నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
శుక్రవారం | ఏప్రిల్ 12, 2024 | www.navatelangana.com

## 28వ సారి రక్తదానం



రక్తదానం చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో డెంగితో బాధపడుతున్న బొప్పాజివాడి గ్రామానికి చెందిన లక్ష్మీబాయికి ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం ఉండటంతో ధర్మారావుపేట్ పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కృష్ణకర్ రావును సంప్రదించగా వెంటనే స్పందించి అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవాసమితి ప్రతినిధులు వద్ల సురేష్, శ్రీధర్, శివ కుమార్, చంద్రశేఖర్, లింగం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుండాలని పిలవగానే 28వ సారి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన కృష్ణకర్‌రావు అందరికీ ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో సుబ్బారావు, కేబీఎస్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు మిల్లింగ్ చేయాలి

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి

రైస్‌మిల్ యజమానులు మిల్లింగ్ లక్ష్యానికి అనుగుణంగా రోజువారీగా మిల్లింగ్ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. గురువారం మండలంలోని పలు రైస్‌మిల్లులను ఆయన సందర్శించారు. రోజువారి మిల్లింగ్ వివరాలను యజమానులను అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు మిల్లింగ్ చేయకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతోపాటు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.


రైసుమిల్లును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

# ఘనంగా రంజాన్

- కిటకిటలాడిన ఈద్గాలు
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు గురువారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. శాంతి సామరస్యాలకు ప్రతీక అయిన రంజాన్ పండుగను నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో ప్రత్యేక ప్రార్థనలతో గురువారం ఘనంగా నిర్వహించారు. దీంతో ఈద్గాల వద్ద కోలాహలంగా మారింది.

రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈద్- ఉల్-ఫితర్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడ చూసిన సందడి వాతావరణం కనిపించింది. నూతన వస్త్రాలను ధరించి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ మాసం అంతా కఠిన నియమాలతో ఉపవాస దీక్ష పాటించిన ముస్లిం సోదరులు బుధవారం నెలవంక కనిపించడంతో గురువారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ సమీపంలో ఉన్న కచియ మసీదులో ఉదయం 8 గంటల నుంచి, జిల్లా ప్రాంగణంలో గల జామా మసీదులో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి, సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రవచనాలు ఖురాన్ పఠనం చేశారు.

రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ అంటూ కుటుంబ సభ్యులకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యుల చే ప్రత్యేక వంటకాలు పాయసం షీర్ కుర్మా విందు ఏర్పాటు చేశారు. రంజాన్ రోజు ప్రత్యేకంగా పేద ప్రజలకు బట్టలు, బియ్యం దానం చేశారు. జాకర్త పేరిట ప్రతి సంవత్సరం పేదవాళ్లకు బట్టలు నిత్యావసర సరుకులు దానం చేయడం ఆనవాయితీగా వస్తోంది.


ప్రార్థనలు చేస్తున్న ముస్లిం చిన్నారులు


ప్రార్థనలో పాల్గొన్న ఉర్దూ అకాడమీ చైర్మెన్, ముస్లిం పెద్దలు


ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి

## రైతాంగ సమస్యలపై
# అలుపెరుగని పోరాటం

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్
- ఏఐకేఎస్) 89వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసేది ఏఐకెఎస్ మాత్రమేనని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. గురువారం నాందేవ్‌వాడలో గల తెలంగాణ రైతు సంఘం కార్యాలయం ముందు ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) 89వ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. 1936 ఏప్రిల్ 11న (ఏఐకేఎస్) ఏర్పడి దేశ వలస పాలనకు, భూస్వామ్య పీడనకు, కంపెనీ వ్యవసాయానికి, వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెల్లుబికిన రైతుల పోరాటం సంఘటిత పర్చే క్రమంలో ఉత్తరప్రదేశ్ లక్నో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం జరిగిందని తెలిపారు. సాగుదారులకు భూములపై హక్కు డిమాండ్‌ను జాతీయ డిమాండ్‌గా మార్చిందని అన్నారు. ప్రపంచ ఖ్యాతిని పొందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, బెంగాల్ తెబాగ రైతాంగ పోరాటం, కేరళ ఉన్నప్ప వాయిలార్ రైతాంగ పోరాటం, మహారాష్ట్ర వర్లి ఆదివాసీ గిరిజన రైతాంగ పోరాటాల్లో అఖిల భారత కిసాన్ సభ భాగస్వామి అన్నారు. ప్రస్తుత దేశంలో కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ ముఖ్య భాగస్వామి అని ఆయన వివరించారు. బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించే విధంగా ప్రయత్నం చేస్తే.. రైతులంతా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారని తెలిపారు. ఆ పోరాటానికి మోడీ సర్కార్ చట్టాలను రద్దు చేసిందని అన్నారు. మోడీ ప్రభుత్వం దిగివచ్చి ఆ పోరాటానికి ఏఐకేఎస్ 500 సంఘాలతో కలిపి ఉద్యమాన్ని కొనసాగించిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం రైతు చట్టాలను దొడ్డి దారిన అమలు చేస్తుందని, రైతులకు ఇచ్చిన హామీలను పక్కన బెట్టి తను మూడోసారి అధికారంలోకి రావటానికి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకొచ్చి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తుందని అన్నారు. వ్యవసాయ సంస్కరణలు వేగవంతంగా అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా రైతులను కదిలించే పోరాటానికి సిద్ధం చేయటానికి ఏఐకేఎస్ సిద్ధంగా ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఓట్లు వేయవద్దని, రైతులను మోసం చేసిన ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినప్పటికినీ రైతులకు రైతుబంధు, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ ఏకకాలంలో చేయాలని అన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 20000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జెండాను తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధరప్ప ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్, జిల్లా కమిటీ సభ్యులు గోవుల ఎర్ర సాయిలు, మురళీకృష్ణ, లక్ష్మి, పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, రాములు మహేష్, విగ్నేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.


ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

## చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాజీ సొసైటీ చైర్మన్ పుల్లెన్ సాయిలు జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయగా బిచ్కుంద ఎస్సై మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని సర్వధి పీపుల్ అనే నినాదంతో మొదలుపెట్టిన భూమి స్వచ్ఛంద సంస్థ సభ్యులు నేటి వరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా కొనసాగడం సంతోషకరమన్నారు. ముమ్ముందు భూమి స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని సభ్యులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో బస్వరాజ్, డాక్టర్ ఓంప్రకాష్, ధర్పల్లి గంగాధర్, లింగురాం, భూమి స్వచ్ఛంద సంస్థ సభ్యులున్నారు.

## బస్‌షెల్టర్ ఎవరి కోసం?


బస్‌షెల్టర్‌లో నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మర్కల్ స్టేజి వద్ద 44వ జాతీయ రహదారి అధికారులు ప్రయాణికుల కోసం బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేశారు. కానీ ఆ బస్ షెల్టర్‌లో ద్విచక్ర వాహనలను నిలిపిఉంచడంతో రోడ్డు వెంబడి ప్రయాణిస్తున్న వారు ఇదేంటని ఆశ్చర్య పోతున్నారు. జాతీయ రహదారి అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. టోల్‌ప్లాజా నిర్వాహకులకు డబ్బులు వసూలు మీద ఉన్న ప్రయాణికులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంపై లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్‌లో ద్విచక్రవాహనాలను నిలిపి ఉంచితే ప్రయాణికులు ఎక్కడ ఉండాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## ట్రైకోడెర్మా విరిడెతో తెగుళ్ల నివారణ

నవతెలంగాణ-తాడ్వాయి

రైతులు తమ పొలాలలో ట్రైకోడెర్మా విరిడె వాడుకోవాలని వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలోని రైతుల పొలంలో విద్యార్థులు ట్రైకోడెర్మా విరిడె తో తెగుళ్ల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వివిధ పంటల్లో శిలీంధ్రపు తెగుళ్లైన ఎండు తెగులు, వేరుకుళ్ల తెగుళ్లను సమర్థవంతంగా అరికట్టడానికి ట్రైకోడెర్మావిరిడి జీవ శిలీంధ్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తెల్లటి పొడి రూపంలో మార్కెట్లో వివిధ పేర్లతో రైతులకు అందుబాటులో ఉందని తెలిపారు. దీన్ని పశువుల ఎరువులో కలిపి భూమిలో తేమ ఉన్నప్పుడు దుక్కిలో వెదజల్లితే భూమి ద్వారా వ్యాప్తిచెందే శిలీంధ్రపు తెగుళ్లను నాశనం చేస్తుందని సూచించారు. కార్యక్రమంలో రైతులు భాను రాజు, భాను ప్రసాద్, రాకేష్, రమేష్, సుంకరి రమేష్, నవీన్, విద్యార్థులు శిరీష, శ్రావణి, సరితా, సారిక, సాయిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితులను ఆదుకుంటా..

- ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు
- ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

నవతెలంగాణ-లింగంపేట్

అగ్ని బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటానని, ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్‌రావు అన్నారు. మండలంలోని కొండాపూర్ తండాలో బుధవారం మధ్యాహ్నం విద్యుత్ షాక్‌తో ఐదు నివాస గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు గురువారం స్వయంగా అగ్ని బాధితులను పరామర్శించడానికి కొండాపూర్ తాండకు వెళ్లి అగ్ని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దు అండగా ఉంటానని భరోసానిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, పార్టీ మండల స్థాయి నాయకులు అగ్ని బాధితులకు వంట సామగ్రి, దుప్పట్లు, దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఆయన వెంట యూత్ మండలాధ్యక్షులు సుప్పాల రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ నాయక్, గోవింద్, సోషల్ మీడియా ఇన్‌చార్జి నరేష్, ప్రసాద్‌గౌడ్, ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు, గిరిజనులు, తదితరులున్నారు.


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

## కన్నీళ్లు మిగిల్చిన వడగండ్లు..
## రైతును ఆదుకునేదెవరు..?

నవతెలంగాణ-బోధన్

రైతులు ఆరుగాలం కష్టపడి ధాన్యం పండిస్తే చివరికి ప్రకృతి వైపరీత్యాలకు ఆ ధాన్యం చేతికి రాకుండానే నేలపాలవుతుంది. దాంతో సన్నచిన్న కారు రైతులు వేల రూపాయల పెట్టుబడి పెట్టి చివరికి చిల్లిగవ్వ చేతికి రాక అప్పుల పాలవుతున్నారు. అయినా రైతు తన బాధను ఎవరికి చెప్పుకోలేక చివరికి నేల తల్లిని నమ్ముకుని బోరున విలపిస్తున్నాడు.


ధాన్యం నేలరాలడంతో మిగిలిన గడ్డి కోస్తున్న రైతు

గత నాలుగు రోజుల క్రితం బోధన్ ఉమ్మడి మండలంలో కురిసిన వడగళ్ల వానకు సాలురా మండలం మందర్న గ్రామంలో వరి పంటలు తీవ్రంగా నష్టమయ్యాయి. గ్రామానికి చెందిన కటోటే వీరాజీ అనే రైతు తనకున్న రెండు, మూడు ఎకరాలలో వేసిన వరి పంట వడగళ్ల వానకు పూర్తిగా నేలరాలిపోవడంతో చివరికి మిగిలిన గడ్డిని ఆ రైతు గురువారం ఇలా కొడవలితో కోస్తున్న వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అకాల వర్షాలతో వడగళ్లతో రైతులు ఇలా నష్టపోతుంటే ప్రజా ప్రతినిధులు నామమాత్రంగా ఆయా గ్రామాలను సందర్శించి రైతులను పరామర్శించినట్లు ఫోటోలకే పరిమితమవుతున్నారు. కానీ ఆ రైతులను ఏ ప్రజాప్రతినిధి, ఏ నాయకుడు ఆదుకోవడం లేదు. దాంతో బాధిత రైతులు రాజకీయ నాయకులు తీరుపై మండిపడుతున్నారు. ఒకపక్క పంట నష్టమై ఇబ్బందులు పడుతుంటే చుట్టపు చూపుగా వచ్చి లేనిపోని ఆశలు కల్పించడం ఎందుకని బాధిత రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే స్పందించి బాధిత రైతులను ఆదుకోవాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

# చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మహాత్మా జ్యోతి బాపూలే 198వ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కుల వ్యవస్థలో లోపాలను గుర్తించి ఆనాడే సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బాపూలే సంస్కరణల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. విద్య ప్రాముఖ్యతను గుర్తించి తన భార్య సావిత్రి పూలేకు చదువుచెప్పించి అందరు మహిళలు కూడా చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నేడు మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు. తలరాతను మార్చేది చదువు ఒక్కటేనని ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని, మహనీయుల చరిత్రను తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో బి.సి.అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సహాయ బిసి అభివృద్ధి అధికారి యాదగిరి, చక్రధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి బాపూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

# పార్టీకి దూరంగా బీఆర్ఎస్ ఎంపీటీసీలు

- కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు ఎంపీటీసీలు
- ఎంపీపీపై అవిశ్వాసం పెట్టకుండా కాంగ్రెస్ ఎత్తుగడ

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ ఎంపీపీ గాల్‌రెడ్డిపై అవిశ్వాసం పెట్టే దిశగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు వ్యూహాన్ని రచిస్తున్నారు. మండలంలో మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా అందులో ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అంతంపల్లి ఎంపీటీసీ మంజుల సంజీవరెడ్డి, భిక్కనూర్ ఎంపీటీసీ బాబు కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు. ప్రస్తుతం 8 మంది బిఆర్ఎస్ ఎంపీటీసీలు, 5 కాంగ్రెస్, 1 బిజెపి ఎంపీటీసీలు ఉన్నారు. ఎంపీపీ పదవి చేపట్టడానికి 7 గురు ఎంపీటీసీల మద్దతు ఉంటే సరిపోతుంది. ప్రస్తుతం ఉన్న ఎంపీపీ గాల్‌రెడ్డి బిఆర్ఎస్ నుంచి గెలుపొంది అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీపీకి ఇద్దరు బిఆర్ఎస్ ఎంపీటీసీల చేరికతో 4 గురు కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీల మద్దతు ఉంది. మ్యాజిక్ ఫిగర్, మద్దతు కావాలంటే మరో ఇద్దరు ఎంపీటీసీలు కావలసి ఉంది.

జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పార్టీకి మోసం చేసి మరో పార్టీలో చేరిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం ముగిసిన తర్వాత బిఆర్ఎస్ ఎంపీటీసీలు గాల్‌రెడ్డిపై అవిశ్వాసం పెట్టాలని అధిష్టానానికి సమాచారం అందించడంతో ఎంపీటీసీలు నిర్ణయం తీసుకుని అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించుకున్న ఎంపీటీసీలు, ఎంపీ అభ్యర్థి సమావేశంలో ఎంపీటీసీలు అందరు కలిసి ఎంపీ ఎన్నికల తర్వాత అవిశ్వాస వినతి పత్రాన్ని అధికారులకు అందజేయనున్నట్లు సమాచారం.

**కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం..**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కారణంగా బిఆర్ఎస్ పార్టీలో ఉన్న 8 మంది ఎంపీటీసీలలో కొందరు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. రానున్న ఎంపీ ఎలక్షన్‌లలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం అనుమానాలున్న కారణంగా అధికార పార్టీలో చేరితే ప్రయోజనం ఉంటుందని, గ్రామంలో ఏదైనా అభివృద్ధి పనులు చేపట్టవచ్చని పార్టీలో చేరడానికి ఆలోచిస్తున్నట్లు సమాచారం.

**ఎంపీపీపై అవిశ్వాసం పెట్టకుండా కాంగ్రెస్ ఎత్తుగడ..**

రాష్ట్రంలో పార్టీ అధికారం ఉన్న సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీపీపై అవిశ్వాసం పెడితే ఇబ్బందులు వస్తాయని కాంగ్రెస్ పార్టీలో చేరే బిఆర్ఎస్ ఎంపీటీసీలపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ఎంపీపీ పదవి ముగిసే వరకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీపీ పదవిలోనే ఉండాలని, కాంగ్రెస్‌లో చేరాలనుకుంటున్న ఎంపీటీసీలకు అధికార పార్టీ నాయకులు ఆహ్వానం పలుకుతున్నారు. ఎంపీపీకి మద్దతుగా మరో ఇద్దరు బిఆర్ఎస్ ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరితే బిఆర్ఎస్ ఎంపిటిసిలు అవిశ్వాసం పెట్టకుండా కాంగ్రెస్ చెక్ పెట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

**బిఆర్ఎస్ అవిశ్వాస వ్యూహం ఫలిస్తుందా..?**

ఎంపీ ఎన్నికల తర్వాత భిక్కనూర్ ఎంపీపీని గద్దె దించి బిఆర్ఎస్ వైస్ ఎంపీపీని ఎంపీపీ చేయాలని బిఆర్ఎస్ ఎంపీటీసీలు వ్యూహాన్ని రచిస్తున్నారు. ఎంపీటీసీల బలం ఉన్న కారణంగా ఎలాగైనా కాంగ్రెస్ ఎంపీపీని పదవి నుంచి తొలగించాలని ఎత్తుగడలు వేస్తున్నట్లు సమాచారం. సంఖ్యా బలం కారణంగా ఎలాగైనా బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపీపీగా చేయాలని అవిశ్వాసం పెట్టేదిశగా పావులు కదుపుతున్నట్లు సమాచారం.

రాష్ట్రంలో అధికారం కోల్పోయి సంఖ్యాబలం ఉన్న కారణంగా ఎలాగైనా కాంగ్రెస్ ఎంపీపీని పదవి నుంచి దించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలోచిస్తుంటే మరోవైపు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థినే ఎంపీపీగా కొనసాగించాలని కాంగ్రెస్ నాయకులు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. బిఆర్ఎస్ ఎంపీటీసీల వ్యూహం ఫలిస్తుందా..? సంఖ్యాబలం పెంచుకొని ఎంపీపీ పదవి కోల్పోకుండా బిఆర్ఎస్ ఎత్తుగడకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్ పెడతారా..? అనేది వేచి చూడాలి. బిఆర్ఎస్‌లో ఉన్న మరో 4 గురు బిఆర్ఎస్ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. దీంతో ఎంపీ ఎన్నికలు మూగియకముందే బిఆర్ఎస్ పార్టీ అవిశ్వాస నిర్ణయానికి ముగింపు పలికే దిశగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతుంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల వ్యూహాలు ఎలా ఉన్నా ఇద్దరిలో గెలుపు ఎవరిదో మరికొద్ది రోజులు వేచి చూడాల్సి ఉంది.


కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎంపీటీసీలు

నవతెలంగాణ
2
నిజామాబాద్
శుక్రవారం ఏప్రిల్ 12, 2024 www.navatelangana.com

## పూలే చిత్రపటానికి నివాళి


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ, నాయకులు

**నవతెలంగాణ- కంఠేశ్వర్**

మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్‌లో జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వినాయక నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆకుల లలిత మాట్లాడుతూ.. సమాజం అభివృద్ధి చెందాలంటే పురుషులతో సమానంగా మహిళకు విద్య అవసరం అని భావించిన పులే సతీమణితో కలిసి మొదటి మహిళా పాఠశాలను ప్రారంభించారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, మాజీ మేయర్ ఆకుల సుజాత, నగర మహిళా అధ్యక్షురాలు రేవతి, స్వామి గౌడ్, పోల ఉష,చంద్రకళ,గాజుల సుజాత,ప్రమోద్,సునంద, విజయలక్ష్మి, నాగరాజు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే జయంతి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణంలోని హాల్‌లో మహాత్మా జ్యోతి బా పులే చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ పూలే చేసిన సంఘ సంస్కరణ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో కోశాధికారి అందెల దీపక్, న్యాయవాదులు పులి జైపాల్, కేశవరావు, శివాజీ బోస్లే, ప్రేమ్ శాంతి కుమార్, బిట్ల రవి, రెంజర్ల సురేష్, రంజిత్ సుతారే, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



కంఠేశ్వర్: సిపిఎం కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు


నిజామాబాద్ సిటీ: విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యక్షులు అంబిక సత్యనారాయణ



కంఠేశ్వర్: టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో...

# సామాజిక ఉద్యమాల పితామహుడు జ్యోతిబాపూలే

- వివక్ష లేని సమాజం కోసం పోరాడుదాం
- పూలేకు ఘన నివాళ్లు

**నవతెలంగాణ-విలేకరులు**

సామాజిక ఉద్యమాల పితామహుడు జ్యోతిబాపూలే అని, వివక్ష లేని సమాజం కోసం పోరాడుదామని పలువురు వక్తలు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని పూలవిగ్రహానికి వివిధ సంఘాలు, పార్టీల నాయకులు పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. పూలే కోరుకున్న స్త్రీవిద్యకోసం, కుల, మత వివక్షత లేని సమాజం కోసం పోరాడాలని కోరారు.

**నిజామాబాద్ సిటీ :** సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీలో గల జ్యోతి బాపులే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ జ్యోతిరావు గోవిందరావు పూలే 11 ఏప్రిల్ 1827 న మహారాష్ట్ర లో జన్మించారని తెలిపారు. జ్యోతిబాపులే భార్య సావిత్రీబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకులు, పూలే తన మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో పారంభించారని అన్నారు. సత్యశోధక్ సమాజ్ (సత్యం అన్వేషకుల సంఘం)ని స్థాపించారని తెలిపారు. మహారాష్ట్రలోని సాంఘిక సంస్కరణ ఉద్యమంలో పూలే ముఖ్యమైన వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ అర్బన్ నియోజకవర్గ కార్యదర్శి వై.ఓమయ్య, సిపిఐ జిల్లా నాయకులు నర్సింగరావు, రాఘరామ్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే దేశంలో అంటరానితనం కుల వివక్షతలు లేని సమాజాన్ని కోరుకున్నా డని, కుల, మత వివక్షత లేని సమాజం కోసం పోరాడాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. నిజామాబాద్ నగరం వినాయకనగర్ లో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్ర మంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల సత్యం, ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, పిడిఎస్‌యూ జిల్లా నాయ కురాలు దేవిక, ఐఎఫ్టీయూ నగర నాయకులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ అర్బన్ అధ్యక్షులు అంబిక సత్యనారాయణ ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద, పార్టీ కార్యాలయంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెడ గంగాధర్, అర్బన్ జనరల్ సెక్రెటరీ శంకర్ ముదిరాజ్, నవటే నర్సయ్య, అనుబంధ సంఘం అధ్యక్షులు, బిజినెస్ సెల్ బోబ్బ నరసింహ రావు, బిసి సెల్ అధ్యక్షులు లవంగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా నివాళులర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జ్యోతిబాపులే చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే అందించిన సేవలను, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి కోసం అనితరసాధ్యమైన రీతిలో కొనసాగించిన కృషిని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కంఠేశ్వర్ :** జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో మూఢవిశ్వాసాలు, సనాతన ధర్మ ఆచార వ్యవహారాలు సతీసహగమనం లాంటి విధానాలకు వ్యతిరేకంగా పూలే తన జీవితాంతం పనిచేశారన్నారు. మహిళలకు చదువు చెప్పించాలని బాలికలకు పాఠశాల ప్రారంభించారని తెలిపారు. నేటి బిజెపి ప్రభుత్వం తిరిగి సనాతన ధర్మాన్ని ఆచరించడానికి కోరుకుంటుందని అన్నారు. దీన్ని వ్యతిరేకించిన వారిపైన దాడులు, దౌర్జన్యాలు కేసుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నేటి బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడినప్పుడే పూలే ఆలోచనలను కొనసాగించిన వారమవుతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, పల్లపు వెంకటేష్, సీనియర్ నాయకులు గంగాధరప్ప, జిల్లా నాయకులు విగ్నేష్, నాయకులు మహేష్, కటారి రాములు, తదితరులు పాల్గొన్నారు.


నిజామాబాద్ సిటీ: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలదండలు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండగంగాధర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. లాభాలు వచ్చే నవరత్నాలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారుచవకగా బడా కార్పొరేట్ శక్తులను అమ్ముతున్నది సామాజిక న్యాయాన్ని సమాధి చేసి మనువాద రాజ్యాంగ ని అమలు చేసేందుకు సిద్ధపడుతుందని తెలిపారు. మతోన్మాద మనువాద బిజెపి దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 మే 13 జరగనున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. తద్వారా రాజ్యాం గాన్ని, రిజర్వేషన్లను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరాష్ట్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నల్గొండ నరసయ్య, జిల్లా కమిటీ సభ్యులు జయరాజు, ఆర్ రవి, అఫ్జల్ పాల్గొన్నారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ అధ్యక్షతన, నగరంలో గల వినాయక నగర్ మహనీయుల విగ్రహాల సమూహం నందు మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సిద్ధికి పాటుపడుతామని అన్నారు. కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ , కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు దినేష్ బాబు, ఉమా కిరణ్, ప్రమోద్, సలహాదారులు ఆకుల ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

బిసి ఉపాధ్యాయ సంఘం ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్‌లోని జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. 170 సంవత్సరాల కింద నే అనేక పాఠశాలలు స్థాపించి బహుజనుల అభివృద్ధికి వారిని చైతన్యం చేశారన్నారు. అలాంటి సంఘ సంస్కర్త కు భారత రత్న అవార్డు తో భారత ప్రభుత్వం సత్కరించాలన్నారు. బిసి కుల గణన చేపట్టి వెంటనే దామాషా ప్రకారం బిసి లకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. బిసిలకు క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు రవికుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కోశాధికారి రాజు, గౌరవ సలహాదారులు రమణ స్వామి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్, డిచ్ పల్లి మండలం అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ కాలనీలో పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు డి.సత్యానంద్, జిల్లా కార్యదర్శులు జి. గంగాధర్, ఎన్. రాజారామ్, జి. ఆనందం, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్న పి. వినోద్, ఎస్. గంగాధర్, టి. కపిల్ దేవ్, ఎల్. శంకర్, ఎం. భాజన్న, ఎం. రవీందర్ పాల్గొన్నారు.

హనుమాన్ జంక్షన్, వినాయక్ నగర్ వద్ద గల పూలే విగ్రహానికి బీసీ సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భం లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ... అగ్రవర్ణాల పేదలకు, వితంతువుల కొరకు, ఎస్సీ ఎస్టీ బీసి ఇలా ప్రతి జాతికోసం పోరాడిన ఏకైక వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, కరిపే రవిందర్, మాడవేడి వినోద్ కుమార్, పోల్కం గంగాకిషన్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, లక్ష్మణ్ గౌడ్, కోడూరు స్వామి, బసవ రాజు, పాల్గొన్నారు.

ఆధునిక భారత సామాజిక విప్లవ నిర్మాత మహాత్మా జోతిబా పూలే జీవిత చరిత్రను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో గల పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళ సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, బిఎల్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రాజేందర్, నగర అధ్యక్షులు తిట్టే రాజు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమాన్, బిసి కులాల ఫెడరేషన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్‌లో జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వినాయక నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆకుల లలిత మాట్లాడుతూ.. సమాజం అభివృద్ధి చెందాలంటే పురుషులతో సమానంగా మహిళకు విద్య అవసరం అని భావించిన పులే సతీమణితో కలిసి మొదటి మహిళా పాఠశాలను ప్రారంభించారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, మాజీ మేయర్ ఆకుల సుజాత, నగర మహిళా అధ్యక్షురాలు రేవతి, స్వామి గౌడ్, పోల ఉష,చంద్రకళ,గాజుల సుజాత,ప్రమోద్,సునంద, విజయలక్ష్మి, నాగరాజు పాల్గొన్నారు.

ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ గంధమాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు అనేక సామాజిక ఉద్యమాలను నడిపి బడుగు బలహీన వర్గాల కుల కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి నాగభూషణం మాదిగ, రాష్ట్ర కార్యదర్శి సంతోష్ మాదిగ, పట్టణ అధ్యక్షులు శివ మాదిగ, జిల్లా నాయకులు విట్టల్ మాదిగ పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే ప్రజలకు విద్యను అం దించడంలో ఎంతో కృషి చేసిన మహోన్నతుడని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరం లోని జ్యోతిబాపూలే చౌరస్తా వద్దగల అమరవీరుల పార్కులో జ్యోతిబాపూలే విగ్రహానికి నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పా టు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సం స్కరణ ఉద్యమంలో ఫులే ఒక మహనియుడు అని అన్నారు. కార్యక్రమంలో బీసీ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రేవంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందల మురళి, జిల్లా బీసీ నాయకులు శివ ముదిరాజ్, కస్తూరి కృష్ణ, పి.సురేష్, కుర్లె శివ, విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు నవతే ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి అమంద్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.


కంఠేశ్వర్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

నిజామాబాద్ జిల్లా బీసీ హక్కుల పరిరక్షణ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాయావార్ రాజేశ్వర్ దళిత సంఘం నాయకులు బంగారు సాయిలు సిద్ధిరాములు , మహేష్ , తదితరులు వినాయక్ నగర్‌లోగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జ్యోతిబాపూలే జీవితాన్ని విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ.. విద్యా సంస్కరణల ఆద్యుడు, తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువును నేర్పిన మహానుభావుడు అని కొనియాడారు. మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి మనువాద సిద్ధాంతన్ని ముందుకు తీసుకవస్తుందని దీన్ని తిప్పికొట్టాలని అని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోషమైన మహేష్, నాయకులు వేణు, తదితరులు పాల్గొన్నారు.

**సిరికొండ :** అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యా వ్యాప్తికి అహర్నిశలు శ్రమించిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య అన్నారు. సత్యశోధక్ పాఠశాలలో సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్ నర్సయ్య జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలనలంకరించి నివాళులు అర్పించారు, ఆయన మార్గంలో పయనించి మహనీయుని ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

**జక్రాన్‌పల్లి :** మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను నెరవేర్చాలని ఉమ్మడి జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోర్త రాజేందర్ అన్నారు. మండలంలోని అర్గుల్ గ్రామంలో జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు. కార్యక్రమంలో జిల్లా మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గోర్త రాజేందర్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు

**బాల్కొండ :** మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో పూలే విగ్రహానికి ప్రభుత్వ మాజీ విప్ ఈరవత్రి అనిల్ పూలమా లవేసి నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే అని ప్రసంసించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆర్మూర్ :** పూలే స్ఫూర్తితో విద్యావ్యాప్తికి కృషి చేద్దాం అని దళిత ప్రజా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆధునిక భారత సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబాపూలే నూట తొంబై ఏడవ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ మూగ ప్రభాకర్,ఉపాధ్యక్షుడు షెట్పల్లి నారాయణ, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్, సిపిఎం మండల్ కన్వీనర్ ఎల్లన్న,టీచర్ రాజన్న, సీనియర్ అంబేద్కర్ వాది అర్గుల్ సురేష్, దళిత ఐక్య సంఘటన ఆర్మూర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు జంగం అశోక్ ఎల్ టి కుమారులు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సయ్య, మాజీ అధ్యక్షులు చిలుక కిష్టయ్య, సుంకే శ్రీనివాస్ ,మేకల శ్రీనివాస్,మునారాబాద్ గంగారం, రాచర్ల సాయిరాం, అంబులెన్స్ రాజు, వికాస్,పులి సాయిరాం బొట్టు నరేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు మండలంలోని రామచంద్ర పల్లి గ్రామంలో పూలే విగ్రహానికి నివాళులు అర్పించి, ఆశయాలను కొనసాగిస్తూ, ఆయన స్ఫూర్తిని, ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో వొడ్డీకింది. సాయన్న, సక్కి ప్రభాకర్, గున్నం గంగారాం, బుర్రె సాయిలు, ఐండ్ల రవి, ఐండ్ల.సుదర్శన్, పల్లికొండ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి :** వేల్పూర్ మండల కేంద్రంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో మాజీ మంత్రి, బాల్కొండ నియోజక వర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలతో ఘనమైన నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అంటరాని తనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.

**మాక్లూర్ :** మండలంలోని రామచంద్ర పల్లి, మామిడిపల్లి గ్రామాల్లో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వొడ్డీకింది సాయన్న, సక్కి ప్రభాకర్, గున్నం గంగారాం, బుర్రె సాయిలు, ఐండ్ల రవి, ఐండ్ల సుదర్శన్, పల్లికొండ గంగాధర్, తెడ్డు శేఖర్, డిసీ గంగాధర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

**ముప్కాల్ :** మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. వేంపల్లి, నాగంపేట్, రెంజర్ల, వెంచిర్యాల, నల్లూర్ గ్రామాల్లో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.


ఆర్మూర్‌లో...


కమ్మర్‌పల్లిలో...


ముప్కాల్‌లో...

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | ఏప్రిల్ 12, 2024 | www.navatelangana.com

## జుక్కల్‌లో చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించినట్టు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్‌వార్ వినోద్, రమేష్ దేశాయి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావ్ మాట్లాడుతూ.. ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రజల దహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం నాయకులు, మండలస్థాయి ప్రజాప్రతినిధులు రమేష్ దేశాయి, నాయకులు సాయి, కృష్ణ, తుకారాం తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## నల్ల పోచమ్మ ఆలయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల నల్ల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు గురువారం పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, విట్టల్ రెడ్డి, నరసింహారెడ్డి కార్యకర్తలు ఉన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే


జుక్కల్: రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే


నిజాంసాగర్‌లో...


భిక్కనూర్‌లో...

# ఘనంగా రంజాన్

- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. రంజాన్ మాసపు ఉపవాస దీక్షల ప్రార్ధనలకు చివరి అంకమే ఈద్-ఉల్-ఫితర్ అని వారు తెలిపారు. సోదరభావం, సమానత్వం, సమైక్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని.. కులమత ద్వేషాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండి దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించాలని వారు పిలుపునిచ్చారు.

**రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెలే..**

**జుక్కల్ :** మండల కేంద్రంలోని గుండూర్ రోడ్డు వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పవిత్ర పండుగ రంజాన్ అని.. ముస్లిలందరూ అన్నదమ్ముల్లలా మెలగాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, సీనియర్ నాయకులు రమేష్ దేశాయి, ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షుడు అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

**నిజాంసాగర్ :** మండలంలోని అన్ని గ్రామాలలో రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ.. రంజాన్ మాసపు ఉపవాస దీక్షల ప్రార్ధనలకు చివరి అంకమే ఈద్-ఉల్-ఫితర్ అని వారు అన్నారు. సోదరి భావం, సమానత్వం, సమైక్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని వారు అన్నారు. కార్యక్రమంలో మల్లూరు మాజీ సర్పంచ్ కాసింసాబ్, బాబు సెట్, మౌలానా, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..**

**భిక్కనూర్ :** రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి కాంగ్రెస్ మండల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి షబ్బీర్ అలీ చిత్రపటాన్ని షబ్బీర్ అలీకి బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, పట్టణ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, లింగారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రెంజల్ :** మండలంలోని కందకుర్తి ఈద్గా వద్ద ముస్లింలు రంజాన్ పండుగ పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మండలంలోని రెంజల్, వీరన్నగుట్ట, తాడుబిలోలి, సాటాపూర్, బోర్గం, దూపల్లి తదితర గ్రామాలలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**మద్నూర్ :** ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మద్నూర్, డోంగ్లి మండలాల్లో ప్రతి గ్రామంలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లిం సోదరులకు జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**బోధన్ :** ముస్లింల పవిత్రమైన పండగ రంజాన్‌ను బోధన్, సాలూర మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయమే నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్దకు చేరుకున్నారు. అనంతరం అల్లాహ్‌ను ప్రార్థించి సర్వమత ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ మతపెద్దలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో జరుపుకున్నారని తెలిపారు.

**దోమకొండ :** రంజాన్ పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ షబ్బీర్ అలీ సోదరుడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నయీమ్‌ను దోమకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, జడ్పీటీసీ తీర్మల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలకు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సీతారాం మధు, గోపాల్‌రెడ్డి శ్రీహరి, పిస్సం నాగేంద్ర వర్మ, అబ్రబోయిన రాజు, పందిరి మధుసూదన్‌రెడ్డి, రాములు, రమేష్, నిత్యంపేట శ్రీనివాస్, శంకర్ తదితరులున్నారు.

**పలు మండలాల్లో..**

పోతంగల్, లింగంపేట్, సదాశివనగర్, గాంధారి పెద్దకొడప్‌గల్ మండలాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.


రెంజల్‌లో...


మద్నూర్‌లో...


బోధన్‌లో...


దోమకొండలో...


పోతంగల్‌లో...


లింగంపేట్‌లో...


సదాశివనగర్‌లో...


గాంధారిలో...


పెద్దకొడప్‌గల్‌లో...

## మంచినీటి ట్యాంకులు శుభ్రంగా ఉంచాలి

- ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్


మరమ్మతు పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని ప్రతి గ్రామంలో మంచినీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచాలని పురుగులు, చెత్త లేకుండా మంచినీటిని ప్రజలకు సరఫరా చేయాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పంచాయతీ అధికారులకు ఆదేశించారు. 'మంచి నీటి ట్యాంకులు శుభ్రమేనా..?' అనే శీర్షికన నవతెలంగాణలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఆయన గురువారం మండలంలోని ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని ఆదేశించారు. క్రమం తప్పకుండా ప్రతినెల 1,11,21 తేదీలలో ట్యాంకులను శుభ్రం చేయాలని లేనిచో శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పెద్ద మల్లారెడ్డి గ్రామం, ఇతర గ్రామాలలో ఇంటికి సరఫరా అయ్యే పైప్ లైన్లు మూసుకుపోవడం, నీటి సరఫరా తక్కువగా ఉన్న కాలనీలను గుర్తించి లీకేజ్ అయిన పైపులను సరి చేయించారు. వేసవికాలంలో ఎలాంటి నీటి సమస్యలున్నా త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని నీటి కష్టాలు ప్రజలకు లేకుండా చూడాలని పంచాయతీ అధికారులకు ఎంపీడీవో ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక


మద్నూర్ : కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-మద్నూర్/జుక్కల్

మండలంలోని శాఖాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అజీమ్ పటేల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహమ్మద్ ఫాకరు, బీఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ షాక్ పాల్ గౌతమ్, బిజెపి నాయకులు శంకర్‌తో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం రాత్రి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాయిలు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**జుక్కల్ :** మండలంలోని కేమ్రాజ్‌కల్లాలీ గ్రామంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రమేష్ దేశాయి, మండలాధ్యక్షులు సంజీవ్ పటేల్ అధ్యక్షతన గురువారం బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంపి అభ్యర్థి సురేష్ శెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చేరిన ముఖ్య నాయకులు పందరి, తులసిరామ్, గణేష్, నాగేష్, బాగం విజయ్, రాములు, మైలార్ శంకర్, నర్సింగ్, సతీష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాదీపం..


కోటగిరిలో...


దోమకొండలో...

- కుల నిర్మూలనకు కృషిచేసిన మహాత్మా జ్యోతిబాపూలే
- జయంతి సందర్భంగా నివాళి

నవతెలంగాణ-విలేకరుల బృందం

**బోధన్:** సమాజంలో కుల నిర్మూలనకు, అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని, అణగారిన వర్గాలకు ఆశాదీపమై సంఘ వికాసానికి ఆయన కృషి చేశారని పీఆర్టియూ జిల్లా నాయకులు ఇల్తెపు శంకర్, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్ అన్నారు. గురువారం సాలూర మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం (లైబ్రరీ) వద్ద మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్తెపు శంకర్, బుద్ధె రాజేశ్వర్ మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పేర్కొన్నారు. దాంతోపాటు మహిళోద్ధారణకు కృషిచేసి, బాలిక విద్యను ప్రోత్సహించారని అన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ ఆయన బాలికల కోసం 1948లో పూణేలో మొదటి పాఠశాలను స్థాపించారని అన్నారు. అంతే కాకుండా 1873 సెప్టెంబర్ లో తన అనుచరులతో కలిసి అణగారిన కులాల ప్రజలకు సమన హక్కులను అందించడానికి ఆయన సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని అన్నారు. ఇలా సమ, సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, ఐడిసిఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, గ్రామపెద్దలు కేజీ గంగారాం, గాండ్ల రాజేశ్వర్, అల్లె రమేష్, భుయన్ సురేష్, స్వామి గౌడ్, లింబూరి లక్ష్మణ్, సింగడి పాండు, కన్నె లక్ష్మణ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

**బిచ్కుంద :** మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలోని యస్సివాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రచ్చ శివకాంత్ మాట్లాడుతూ మహాత్మా జోతిబా పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని, బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూనేలో ప్రారంభించారని తెలిపారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి వ్యక్తి అని, విద్య విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్తగా పేరు గాంచిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు నాగనాథ్, ఎన్నావార్ శ్రీనివాస్, జిల్లా పర్యావరణ ప్రముఖ్ భానుదాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు యాదు, బుక్కావార్ సంజీవ్, గంగారాం, సాయిలు విద్యార్థులు పాల్గొన్నారు.


బిచ్కుంద: జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం


కామారెడ్డిలో...

**కామారెడ్డి :** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి బిఎల్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు సిరిగాద సిద్దిరాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిద్దిరాములు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల కోసం, ముఖ్యంగా బహుజన వర్గం ప్రజల కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. భారతదేశంలో పీష్వాల కాలం నాటి మూఢ విశ్వాసాలను, అహంకారపూరితమైన మత ఆచారాలను, మనుషుల మధ్య కులం పేరుతో, మతం పేరుతో సృష్టించిన వివక్షను వ్యతిరేకించి, భారతదేశం యావత్తు చదువుకొని, తల ఎత్తుకొని జీవించాలని, భవిష్యత్తు తరాలు ప్రపంచ పురోగమనములో ముందుండాలని ఆలోచించాడని కొనియాడారు. చదువుకు ప్రాధాన్యత ఇస్తూ అనేక పాఠశాలలు నిర్మించి, నాటి వరకు చదువుకు దూరం చేయబడ్డ ప్రజలందరినీ చదువుకోవాలని పిలుపునిచ్చి, మహిళలకు సైతం చదువుకునే హక్కు ఉందని పాఠశాలను ప్రారంభించి సంఘసంస్కర్తగా అనేక సేవలు అందించిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో బిఎల్ఎఫ్ బలపరిచిన బిఎల్‌పి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్ఠ ఎంపీ అభ్యర్థి వడ్ల సాయికృష్ణ, బహుజన లెఫ్ట్ మహిళల సంఘం, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గంగామణి, బిఎల్‌టీయూ జిల్లా నాయకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు గల జ్యోతిరావు పూలే విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతల పోచవ్వ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు రాజీవ్ కుమార్, జిల్లా రజక సంఘం అధ్యక్షులు డాక్టర్ రాజయ్య, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ సిరిగాధ రాజేందర్, జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొత్తల గంగారం , గైన రాజు, కామారెడ్డి టౌన్ ఉపాధ్యక్షులు సంగా గౌడ్, సాయి నిఖిల్ , మంజుల ,వాణి ,శివ ,సాయిలు ,యోగేష్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆవరణలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్ మాట్లాడుతూ.. సమాజంలో కులవివక్ష, అంటరానితనంపై పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ క్యా తం సిద్ధరాములు, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జబ్బర్ నాయక్, నరేందర్, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో..**

టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ వ్యవస్థాపకులు హనుమాన్లు, ఉపాధ్యాయ దర్శిని పత్రిక ఎడిటర్ ప్రకాష్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి సిహెచ్ లింగం, రాష్ట్ర కౌన్సిలర్ నాగభూషణం, సీనియర్ నాయకులు శ్రీనివాస్, అంజన్న, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణజన సమితి జిల్లాఅధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, కుల సంఘ నాయకులు నీల నాగరాజు, క్యాతం సిద్దిరాములు, జబ్బర్ నాయక్, వినోద్, విఠల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**కోటగిరి :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు బాపులే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్త్రీల అక్షరాస్యత కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి జ్యోతిబాపూలే అని మాల మహానాడు మండలాధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న పేర్కొన్నారు. భార్య సావిత్రి బాయ్ పూలేకు చదువు చెప్పి, మహిళలందరికీ బడుగుల జీవితాలలో అక్షరాస్యత కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు బాపూలే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, ఎంపీపీ భర్త వల్లేపల్లి శ్రీనివాసరావు, బర్ల మధు, దళిత నాయకులు దావులయ్య, రాములు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దోమకొండ :** మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి తిరుమల్ గౌడ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ నరసయ్య, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, నాయకులు మధు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భిక్కనూర్ :** మండలంలోని జంగంపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు శివలింగం, మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ సిద్ధరాములు, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, రాజు, స్వామి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

**నిజాంసాగర్ :** మండల కేంద్రంలోని జవహర్‌లాల్ నవోదయ విద్యాలయ కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని ప్రిన్సిపాల్ సత్యవతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన వారు జ్యోతిరావు పూలే అని ఆమె అన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధకు సమాజ్‌ను ఏర్పాటు చేశాడని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మద్నూర్ :** బీజేపీ మండల కార్యాలయంలో మహాత్మ జ్యోతి బాపూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు తుకారం, కె.యాదవరావు, బి.విటల్, జి.శివాజీ, అజయ్, సుభాష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


మద్నూర్‌లో...

## జలాల్‌పూర్‌లో రక్తదాన శిబిరం

**నవతెలంగాణ-బాల్కొండ**

మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలో గురువారం గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 18 మంది యువకులు పాల్గొని రక్త దానం చేశారు. రక్త దానం చేసిన యువకులకు పలువురు నాయకులు ప్రశంసిస్తూ పండ్లు పంపిణీ చేశారు.



రక్తదానం చేస్తున్న యువకులు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు

**నవతెలంగాణ-ఏర్గట్ల**

మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తుపాకుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఈరవత్రి అనిల్‌ను శాలువతో సన్మానించారు. ఆయనతో పాటు ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి ఈరవత్రి అనిల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్,సున్నపు అంజయ్యతదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక

## కోకిల నాగరాజుకు ఉగాది పురస్కారం



పురస్కారం అందుకుంటున్న కోకిల నాగరాజు

**నవతెలంగాణ-ఆర్మూర్**

జిల్లా కేంద్రంలోనీ విశ్వ తేజస్ సంస్థ జిల్లాలోని వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులకు ఉగాది పురస్కారాలను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు హాజరు అయ్యి ఉగాది పురస్కారాలు అందజేశారు. వారి సేవలను కొనియాడారు. కళా రంగంలో సేవలకు గాను ప్రముఖ కళాకారుడు, గాయకుడు, రచయిత, మిమిక్రీ కళాకారుడు, నృత్య దర్శకుడు, వ్యాఖ్యాత, కోకిల నాగరాజుకు ఈ సందర్భంగా ఉగాది పురస్కారాన్ని అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో ఇందూరు ఖ్యాతిని చాటిన నాగరాజు సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో విశ్వతేజ వ్యవస్థాపకులు తిరునగిరి శ్రీహరి, మెజీషియన్ రంగనాథ్, వివిధ రంగాల్లో ప్రముఖ స్థానం వహించిన అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోకిల కళాబృందం సభ్యులు అపర్ణ , శ్రీనిధి ప్రదర్శించిన నాట్యం ఎంతో ఆకట్టుకుంది.

## 2017కు ముందు ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు పున: ప్రవేశం

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2017 సంవత్సరానికి ముందు డిగ్రీ లో చేరిన విద్యార్థులు, పున్ణ ప్రవేశం పొందిన విద్యార్థులు బ్యాక్ లాక్ పరీక్ష ఫీజు కట్టుకోవడానికి ఈ నెల 26 చివరితేది అని తెలిపారు. అలాగే 200 రూపాయల అపరాధరుసుముతో కట్టుకోవడానికి మే నెల 06 చివరితేది అని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాం మోహన్ రెడ్డి, అధ్యయన కేంద్ర రిజినల్ కో-ఆర్డినేటర్ కె.రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క పేపర్‌కు 150 రూపాయల చొప్పున ఆన్లైన్ కేంద్రాల వద్ద పరీక్ష ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు మే 17 నుండి మే 20 వరకు, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, రెండో సంవత్సరం విద్యార్థులు మే 17 నుండి 22 వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, 3 సంవత్సరం విద్యార్థులు మే 24 నుండి 29 వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఫీజును కట్టుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు వెబ్ సైట్ www.braou online.in ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



పనులను పరిశీలిస్తున్న నాయకులు

**నవతెలంగాణ-జక్రాన్‌పల్లి**

మండలంలోని అర్గుల్ గ్రామంలో బీజెపి కార్యకర్తలతో లాభర్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా బిజెపి అధ్యక్షుడు కులచారి దినేష్ గురువారం నిర్వహించారు. అనంతరం అర్గుల్ గ్రామంలో కొనసాగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులలో భాగంగా కులచారి దినేష్ పాల్గొని ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న రేషన్ బియ్యం పంపిణీ, స్మశాన వాటిక నిర్మాణాలు, జాతీయ ఉపాధి హామీ పనులు, ప్రతి రైతుకు 6000 రూపాయల సహాయం తదితర పథకాల గురించి ఉపాధి హామీ కూలీలకు వివరించారు. ఆయన వెంట మండల బిజెపి ఉపాధ్యక్షుడు జై డి గంగారెడ్డి, జిల్లా బిజెపి నాయకులు మండల బిజెపి నాయకులు తదితరులున్నారు.

## సావిత్రిభాయి పూలే విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నిజామాబాద్ నగరంలోని హనుమాన్ జంక్షన్‌లోగల విగ్రహాల పార్కులో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం పక్కనే సావిత్రిభాయి పూలే విగ్రహం ఉండాలనే ఉద్దేశంతో ఆమె విగ్రహ ఏర్పాటుకు గురువారం భూమి పూజ చేసినట్టు బీసీ సంక్షేమ సంఘం నాయకులు నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం నగర అధ్యక్షులు ధర్మనం దేవేందర్ అధ్యక్షతన జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా టీఎన్జీవో అధ్యక్షులు అలుక కిషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని అన్నారు. కార్యక్రమంలో ధర్మనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, చంద్ర మోహన్, గోపాలకృష్ణ, అబ్బాపూర్ రవి, గంగాధర్, ఏగొండ స్వామి,బసవరాజు, రమణ స్వామి, శేఖర్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈదుల్ ఫితర్

- **ఈద్గాల వద్ద ప్రార్థనలు**

**నవతెలంగాణ-విలేకరులు**

**డిచ్‌పల్లి:** రంజాన్ పండగ సందర్భంగా ఇందల్ వాయి, డిచ్‌పల్లి మండల కేంద్రలతో పాటు, ఆయా గ్రామాలలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు. ఒకరికొకరు ఈద్ మూబరక్ శుభాకాంక్షలు తెలుపుతు ఆలింగనం చేసుకున్నారు. ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం హాఫిజ్ ఏ ఖూరన్ అమేర్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, షేక్ నయీమ్, మజీద్ కమిటీ నాయకులు మాట్లాడుతూ నెల రంజాన్ మాసం సందర్భంగా ప్రత్యేక ఉపవాసాలు ఎంతో నియమ నిష్ఠలతో చేపట్టినట్లు వివరించారు. కులమత బేధాలు లేకుండా అన్నదమ్ముల్లాగా కలిసి మెలిసి ఉండాలని ప్రార్థన చేసినట్లు హాఫిజ్ ఏ ఖూరన్ మౌల్వి లు వివరించారు. తిర్మన్ పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్, కారోబర్ పిల్లి నరేందర్, సిబ్బంది ఈద్గా వద్ద ఈద్గా కు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారని మస్‌జిద్ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మస్ జిద్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు అహ్మద్ ఖురేషి , ఖజామియ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, అబ్దుల్ గఫార్, తాహిర్ హలీ, తాజుద్దీన్, హమీద్, నయీమ్, అన్వర్ ఖురేషి, షేక్ కరీం, మాలాంగ్, డాక్టర్ శాదుల్లా, ఖుర్షీద్, అబ్బు,రహీంపాష, రాజ్ మహమ్మద్, నయీమ్, డాక్టర్ జాహుర్, మేహమ్మద్ అఫ్సర్, ఆయా గ్రామాలకు చెందిన మస్ జిద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**పోలిసుల బందోబస్తు..**

ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఇందల్ వాయి, డిచ్‌పల్లి ఎస్‌ఐలు మహేష్, మనోజ్ కుమార్, కానిస్టేబుల్ లింగం, రంజిత్ కుమార్ ఈద్గాల వద్దకు చేరుకుని ఈద్ మూబరక్ శు భాకాంక్షలు తెలిపారు.

**డిచ్‌పల్లి:** ఈదుల్ ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్ ప్రత్యేకంగా సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలను ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలని చెప్పారు. ఆయనతోపాటు మాజీ మండల అధ్యక్షుడు శక్కరి కొండకృష్ణ, సీనియర్ నాయకులు, జడ్పిటిసి దాసరి ఇందిరా లక్ష్మీ నర్సయ్య నీరడి పద్మారావు, సాకలి సాయిలు, ఒడ్డెం నర్సయ్య, మైనార్టీ నాయకులు జాకీర్, పాషా, సమీర్,కో ఆప్షన్ సభ్యులు షేక్ నయీమ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లి: రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బాజిరెడ్డి జగన్



ఆర్మూర్‌లో..



జక్రాన్‌పల్లి : షబ్బీర్‌కు బొకేను అందజేస్తున్న ఎమ్మెల్యే

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుకు ఎమ్మెల్యే రంజాన్ శుభాకాంక్షలు**

**జక్రాన్‌పల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి రంజాన్ సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం షబ్బీర్ అలీని ఎమ్మెల్యే భూపతిరెడ్డి శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేశారు.

**జక్రాన్‌పల్లి:** మండలంలోని ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఆయా గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ముని పల్లి గ్రామంలో ముస్లిం సోదరులకు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సాయి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంలో ఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్‌కు స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. అర్గుల్ జక్రాన్‌పల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి ముస్లిం సోదరులకు శుభా కాంక్షలు తెలియజేశారు.

**నవీపేట్:** మండలంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని నాలేశ్వర్ గ్రామంలో మాజీ సర్పంచ్ సరీన్, ఉపసర్పంచ్ లక్ష్మణ్ లను మైనార్టీ సోదరులు గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేసినందుకు ప్రత్యేకంగా శాలువలతో సన్మానించారు.



భీంగల్‌లో..

**ఆర్మూర్:** పలు ఈద్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని నిజామాబాద్ వెళ్లే దారిలో గల దర్గా వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యప్ప శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా, బబ్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్కాజ్ కమిటీ అధ్యక్షులు మొహినుద్దీన్ మాట్లాడుతూ.. 30 రోజులు ఉపవాసం ఉండి అత్యంత పవిత్రంగా జరుపుకునే పండగ ఇది అని అన్నారు. ప్రతి మానవునికి ఆకలి విలువలు తెలియజేస్తుందని, ధనిక పేద అని భేదభావాలు లేకుండా జరుపుకునే పండగ అని అన్నారు. కార్యక్రమంలో మర్కాజ్ కమిటీ ఉపాధ్యక్షులు యండి అబ్దుల్ ముక్తాదర్, సెక్రటరీ అబ్దుల్ రెహమాన్, జాయింట్ సెక్రెటరీ మమ్మద్ రిజ్వాన్, ట్రెజరర్ సాజిద్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అంకాపూర్ గ్రామంలో జరిగిన రంజాన్ వేడుకలలో పట్టణ, మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ముక్తార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మసీదుల యందు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఈరవత్రి అనిల్**

**భీంగల్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి, బాల్కొండ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,కమ్మర్పల్లి మండల అధ్యక్షులు సుంకేట రవి,పట్టణ అధ్యక్షులు జెజె నర్సయ్య,నియోజికవర్గ యూత్ అధ్యక్షులు నాగేంద్రబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వాకా మహేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ చరణ్, డిసిసి డెలికేట్ కుంట రమేష్, జిల్లా కార్యదర్శి తిప్పిరెడ్డి శీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు అనంతరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు కల్పన దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

**ఏర్గట్ల:** మండలకేంద్రంలోని ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.ఈద్గా వద్ద ప్రార్థనలు జరిపి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత సామరస్యాన్ని చాటే విధంగా వివిధ మతాలకు చెందిన వారిని వారి ఇండ్లలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు మునిరోద్దీన్, అన్వర్, ఖాసీం, యూసుఫ్, మైను, తదితరులు పాల్గొన్నారు.

**మెండోర:** మండలంలోని ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. మౌల్ సాబ్‌లు ఖరాన్‌లోని సందేశాన్ని అందించారు.

**మాక్లూర్:** మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. జెడ్పీ చైర్మన్ డీ. విఠల్ రావు పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరితో అలయ్ బలయ్ చేసుకున్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ కొక హైమ్మద్, మాజీ సర్పంచ్ అశోక్ కుమార్, జకామియ, సోపి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తాజొద్దిన్ ముస్లింలు పాల్గొన్నారు.

**బాల్కొండ:** మండల పరిధిలోని గ్రామాలలో ముస్లింలు గురువారం (రంజాన్) ఈద్-ఉల్-ఫితర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా బాల్కొండ, కిసాన్ నగర్ గ్రామాలలోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హిందూ ముస్లిం అనే విభేదాలు లేకుండా సోదర భావంతో రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్సై కే గోపి, ఏఎస్ఐ శంకర్, హెడ్‌కానిస్టేబుల్ జయవంతరావు, కానిస్టేబుల్ సాయినాథ్ బందోబస్తులో పాల్గొన్నారు.

**సిరికొండ:** మండలంలో ముస్లిం సోదరులు ఈద్గా వద్ద రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఒకరినొకరు హత్తుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక ఎస్సై రమేష్‌ని కలిసి రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు.



డిచ్‌పల్లిలో..

# సామాజిక విప్లవకారుడు.. మహత్మ జ్యోతిబాపూలే

- **ఏవైఎస్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు**

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

**కమ్మర్‌పల్లి :** సామాజిక విద్య విప్లవకారుడు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలో మండల అంబేద్కర్ యువజన సంఘం అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారతదేశ సామాజిక విప్లవకారుడు, మహత్మ జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ కుమార్ మాట్లాడుతూ... పూలే ప్రతి కదలిక ఒక సామాజిక విప్లవమే అన్నారు .ఆధునిక భారత తొలి సామాజిక విప్లవకారుడు, శూద్ర, అతి-శూద్ర వర్గాలను దోపిడి నుంచి విముక్తి చేసి, జ్ఞానంవైపు నడిపించిన మార్గదర్శకుడని కొనియాడారు. బహుజనుల విద్య, ఉద్యోగాల, రిజర్వేషన్ల కోసం అంటారానితనం నిర్మూలనకోసం పోరాడినా యోధుడన్నారు. స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు పాలేపు నర్సయ్య, కన్వీనర్ నిమ్మ రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ పాలేపు చిన్నగంగారాం, మండల కార్యవర్గ సభ్యులు కిరణ్, నర్సయ్య, సన్నీ దేవరాజ్, కుషల్, కృష్ణ మూర్తి, గంగాధర్, వినయ్, శ్రీనివాస్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**డిచ్‌పల్లి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు సాయికుమార్, నాయకులు సమీర్,నందన్,సాయి కృష్ణ,బాల్రాజ్ బార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

**భీంగల్:** మహత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను గురువారం పట్టణ కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ముచ్కూర్ చౌరస్తా వద్ద మున్సిపల్ పాలకవర్గ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు కన్నె సురేందర్, కౌన్సిలర్లు సతీష్ గౌడ్, సిహెచ్ గంగాధర్, లింగం నాయక్, దళిత ఐక్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



భీంగల్ : విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## కోస్లి లిఫ్ట్ కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**నవతెలంగాణ-నవీపేట్**

మండలంలోని కోస్లి శివారులోని అలీ సాగర్ లిఫ్ట్ కాలువలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై గురువారం తెలిపారు. సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని మహిళ తలపై గాయమై లిఫ్ట్ కాలువలో పడి ఉందని స్థానికుల సమాచారం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు. మహిళ ఆచూకీ తెలిసినచో సంప్రదించాలని కోరారు.

## 6వ తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం

**నవతెలంగాణ-ముప్కాల్**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరంలో 6వ తరగతి అడ్మిషన్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ఎస్వో ఆర్.వినోద గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6వ తరగతిలో 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. పాఠశాలలో దరఖాస్తులు చేసుకునే వారు ఆధార్ కార్డు, బోనఫైడ్, బర్త్ సర్టిఫికెట్, కుల, ఆదాయ, ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలతో పాటు 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో సంప్రదించాలని సూచించారు..

## ఆర్య క్షత్రియ మరాఠా సమాజ కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నిజామాబాదు నగర ఆర్య క్షత్రియ మరాఠ సమాజ్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం నిజామాబాదు నగరంలోని నాందేవ్ వాడ విఠలేశ్వర ఆలయంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా డిగంబర్ రావ్ పవార్, ప్రధాన కార్యదర్శిగా నరెందర్ కదం, కోశాధికారిగా జ్యోతిష్వర్ సంత్ పాలేనిలు ఎన్నికయ్యారు. నిజామాబాద్ నగరంలోని నాందేవ్‌వాడలో మరాఠ సమాజ్‌ను 50 సంవత్సరాల క్రితం స్థాపించడం జరిగిందని నూతన అధ్యక్షుడు డిగంబర్ రావ్ పవార్ ఈ సందర్భంగా చెప్పారు. మరాఠ సమాజ్ అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## కొనుగోలును వేగవంతంగా నిర్వహించాలి



నవతెలంగాణ-మోర్తాడ్

సహకార సంఘాల ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలును వేగవంతంగా నిర్వహించాలని జిల్లా సహకారం అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలకేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం సహకార సంఘం పరిధిలోని 10 సొసైటీల సెక్రెటరీలతో సమీక్ష నిర్వహించారు. తూనికలను వేగవంతంగా నిర్వహిస్తూ ధాన్యం త్వరితగతిన రైస్‌మిల్లులకు తరలించాలన్నారు. రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం చిట్టీలను తక్షణమే తీసుకోవాలని, వాటిని ఓసీఎంఎస్‌లో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేయాలని తెలిపారు. సహకార సంఘం మోర్తాడ్ క్లస్టర్ పరిధిలోని అధికారులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం రూ.2లక్షల 50వేల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రెండు కిడ్నీలు చెడిపోయి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన జనగం సుజాతకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2లక్షల 50వేల ఎల్‌ఓసి పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. సుజాత రెండు కిడ్నీలు చెడిపోయి నిస్సహాయ స్థితిలో ఉండగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌ను సంప్రదించారు. ఆయన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరవలసిందిగా సూచించి ఆస్పత్రికి పంపించారు. వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సుజాత వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2లక్షల 50వేల ఎల్‌ఓసి మంజూరు చేయించారు. అట్టి ఎల్‌ఓసి మంజూరు పత్రాన్ని బాధితురాలు భర్త శ్రీనివాస్‌కు నిమ్స్ ఆస్పత్రిలో అందజేశారు. ఎల్‌ఓసి మంజూరుకు కృషి చేసిన సునీల్ రెడ్డికి బాధిత సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# శిక్షణకు ప్రత్యేకం 'బాల భవన్'

- చిన్నారుల్లోని ప్రతిభను వెతికితీసే వేదిక
- వేసవి సెలవుల్లో తరగతులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బాల భవన్‌లో వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామని బాల భవన్ సూపరింటెండెంట్ వి.ప్రభాకర్ నవతెలంగాణకు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు బాల భవన్ ఒక వేదికగా మారింది. ఎన్నో సంవత్సరాల నుండి ఎందరో విద్యార్థులు వేసవి సెలవుల్లో ఎండలో తిరగకుండా ఉదయం నుంచి మధ్యాహ్న సమయం వరకు ప్రత్యేక శిక్షణ తరగతులకు హాజరవుతున్నారు. తద్వారా పిల్లల్లోని ప్రతిభ పాటవాలను వెలుగులోకి తెచ్చేలా... ఆటలు, పాటలు, సంగీతం, వివిధ కళా రూపాల్లో బాల భవన్‌లో ప్రత్యేకంగా వేసవి సెలవుల్లో పిల్లలకు శిక్షణనిస్తున్నారు. అంతేకాకుండా విద్యార్థుల్లోని సృజనాత్మకను వెలికి తీస్తున్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి 4,5 రకాల అంశాల పైన శిక్షణ ఇస్తారు. శిక్షణ తరగతులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు ఉంటాయి. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి, ఈనెల 18 నుండి ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులు ప్రారంభంకాగా జూన్ 10 వరకు తరగతులు నిర్వహించడం జరుగుతుందని బాల్ భవన్ సూపరింటెండెంట్ తెలిపారు. అంతేకాకుండా బాల్ భవన్లో ఆరు సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వయసులోపల గల పిల్లలు మాత్రమే, ఈ శిక్షణ తరగతులకు అర్హులు అని అన్నారు.

30 రకాల శిక్షణ తరగతులు ఇస్తారు. డ్రాయింగ్, పెయింటింగ్, భరతనాట్యం, జానపద నృత్యం, కర్ణాటక గాత్ర సంగీతం, లలిత సంగీతం, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, గ్లాస్ పెయింటింగ్, ఫ్లవర్ వాజ్ తయారీ, ఫ్లవర్ పార్ట్ పెయింటింగ్, ఫ్లవర్ బొకే తయారీ, బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్, ఐస్ క్రీమ్ పుల్లలతో అలంకార వస్తువుల తయారీ, క్రాస్ స్టీచ్ మ్యాచ్ వర్క్, పర్సులు, బ్యాగుల తయారీ, ఉలన్ వర్క్స్, క్రోషియ వర్క్, మిర్రర్ వర్క్, మోతి వర్క్, జర్దోసి వర్క్, రిబ్బన్ వర్క్, మెహంది, శ్లోకాలు, కథలు పద్యాలు, మ్యాజిక్, గ్రీటింగ్ కార్డు తయారీ, స్కేటింగ్, యోగ, కర్రసాము నేర్పిస్తారు.


కర్రసాము నేర్చుకుంటున్న చిన్నారులు(ఫైల్)


నాట్యం నేర్చుకుంటున్న చిన్నారులు (ఫైల్)




## లక్ష్మీ కాలువకు నీటి విడుదల


నీటిని విడుదల చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలనుసారం గురువారం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువల్లో ఒక్కటైన లక్ష్మీ కాలువ ద్వారా ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేసినట్టు ప్రాజెక్టు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీ కాలువ ఆయకట్టు రైతుల అభీష్టం మేరకు నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈవిషయమై సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తీసుకెళ్లారన్నారు. దీంతో లక్ష్మీ కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. వారబంధి ప్రకారం నీటి విడుదల కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముస్కు మోహన్ రెడ్డి, డిసిసి డెలిగేట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీ జైడి చందా రవి, కిసాన్ ఖేత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## మోనోబ్లాక్ మోటార్లు దొంగతనం



నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన గడ్డం భూమాండ్లి వ్యవసాయ భూమిలో మోనోబ్లాక్ మోటార్‌ను బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దొంగిలించినట్లు భూ యజమాని గడ్డం భూమరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామానికి చెందిన బోదెపల్లి లింబాద్రికి సంబంధించిన వ్యవసాయ భూమిలో మోటార్‌ను సైతం గత రోజుల కిందట దుండగులు ఎత్తుకెళ్లినట్లు స్థానిక భూ యజమానులు తెలిపారు. వారం రోజుల్లో ఇలాంటి ఘటనలు రెండు సార్లు జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దొంగతనానికి పాల్పడిన వారిని గుర్తించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

## కూలి ఆరు వందలకు తగ్గకుండా పని కల్పించాలి

- అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఉపాధి కూలీలకు రోజువారి కూలి 600 తగ్గకుండా పని కల్పించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి మనిషికి 200 రోజులకు తగ్గకుండా పని కల్పించాలన్నారు. ఉపాధి కూలీలకు రోజువారి కూలి ఆరు వందలకు తగ్గకుండా పని కల్పించి ప్రతి వారం కూలి డబ్బులు చెల్లించాలన్నారు. కొలత లేకుండా ప్రతి కూలికి రూ.600 ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలు సేద తీరేందుకు టెంట్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం బిజెపి ప్రభుత్వం రోజువారి కూలీ రూ. 300కు తగ్గకుండా ఇస్తున్నామని ప్రకటించడమే తప్ప ఎక్కడ రూ.300 కూలీ ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు.పనిచేస్తున్న ప్రాంతంలో ప్రమాదవశాత్తు కూలీలు చనిపోతే రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, జాబు కార్డు ప్రతి వ్యక్తికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.కిషన్, జిల్లా కోశాధికారి బి. అశోక్, వి.అశోక్, వి.రాధ, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే


పిట్లం : ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-విలేకరుల బృందం

**పిట్లం** : మండల కేంద్రంలో ముస్లింల పవిత్ర రంజాన్ వేడుకలలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఈద్గా వద్ద నిర్వహించిన ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలతో, అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెలరోజులపాటు కొనసాగిన రంజాన్ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఎంతో కఠినమైనవిగా పేర్కొన్నారు. మత బోధకులు ముఫ్తీ జంషద్, కమిటీ సభ్యులు యాదుల్, రబ్బాని, అసీం, కలీం, హిమైస్, నాయకులు రామ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

**రామారెడ్డి** : మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి, ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక జడ్పిటిసి నారెడ్డి మోహన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి శాలువాతో సన్మానించి, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.


షబ్బీర్‌అలీకి సన్మానం

**నాగిరెడ్డిపేట్** : మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు నాగిరెడ్డిపేట్ మండలానికి చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కింది
- కాంగ్రెస్ ప్రభుత్వంలో నీరు లేదు, కరెంటు కోతలు మాత్రమే
- మాజీ ఎమ్మెల్యేలు గణేష్ బిగాల, బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు నీరు అందక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, నీరు లేక కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ఎంకే గార్డెన్‌లో గురువారం నిర్వహించిన సన్నాహక సభ లో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై మాట్లాడారు. కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన అమౌంట్‌ని ఇస్తున్నారు. తులం బంగారం ఇప్పటివరకు ఎవరికైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. సమస్యలతో ప్రజలు బాధలు పడుతుంటే పరిష్కరించ కుండా చోద్యం చూస్తున్నారని తెలిపారు. ఎంపీగా ఉన్న అరవింద్ జిల్లాకు చేసింది ఏమీ లేదని, పసుపు బోర్డు పేరుతో ఎంపీగా గెలిచిన అరవింద్ మళ్లీ అదే పేరుతో గెలవాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్‌ను ఎందుకు గెలిపించుకోలేక పోయామని ప్రజలు మదన పడుతున్నారని, అందుకే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించి ఢిల్లీలో గొంతును వినిపించాలన్నారు. ఇప్పటికైనా ప్రజలు 6 గ్యారంటీలను ఇవ్వని ప్రభుత్వాన్ని నిలదీస్తూ పసుపు బోర్డు ఇవ్వని అరవింద్‌ను నిలదీస్తూ బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్, వీజీ గౌడ్, సిర్ప రాజు, దారం సాయిలు, సుజిత్ ఠాకూర్, సుదాం రవిచందర్ సత్యప్రకాశ్, ప్రభాకర్ రెడ్డి,ఎనగందుల మురళి, పంచరెడ్డి సురేష్, ప్యాట సంతోష్,మధుకర్ రెడ్డి, విఠల్, రామకృష్ణ, పవన్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

## మద్యం అక్రమ రవాణా కట్టడికి గట్టి నిఘా

- ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్

నవతెలంగాణ-ఆర్మూర్

మద్యం షాప్‌ల యజమానులు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా మద్యాన్ని కల్తీ చేయకుండా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్ గురువారం తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృశ్యా సరిహద్దుల్లో చెక్‌పోల నిర్వహణ ఇతర రాష్ట్రాల మద్యం మన ప్రాంతంలోకి రానివ్వకుండా గట్టి నిగా ఏర్పాటు చేయడమే కాకుండా ముమ్మరంగా తనిఖీల నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరైనా మద్యం దుకాణదారులు, బార్ నిర్వాహకులు మద్యాన్ని కల్తీ చేసినట్లు ప్రజల దృష్టికి వస్తే నేరుగా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. మద్యాన్ని కల్తీ చేసేందుకు ఎవరైనా మద్యం దుకాణదారులు ప్రయత్నిస్తే వారి లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా ఎక్సైజ్ నిబంధనల ప్రకారం వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మద్యం దుకాణ లైసెన్స్ పొందిన వారు టీఎస్ బీసీఎల్ మద్యం డిపో మాక్లూర్ వద్ద నుంచి మాత్రమే మద్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి మద్యాన్ని తెచ్చి ఆర్మూర్ ఎక్సైజ్ పరిధిలో విక్రయిస్తే తెలపాలని ఆయన ప్రజలను కోరారు.


తనిఖీ చేస్తున్న పోలీసులు

## 'జ్యోతిబాపూలే బడులు' ప్రారంభం


సాయంకాలం బడిలో విద్యార్థులు

నవతెలంగాణ-(వేల్పూర్)నిజామాబాద్‌సిటీ

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే ఆశయ సాధనలో భాగంగా మొదటి అడుగుగా ఆయన జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలకేంద్రంలోని బీసీ కాలనీలో విద్యార్థులకు సాయంకాలం సమయంలో పూలే బడులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ మొండి అశోక్ మాట్లాడుతూ.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు ఆదేశాల మేరకు "జ్యోతిబా పూలే బడుల" ను ప్రతి రోజూ సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఏ ఏ కోర్సులు నేర్చుకోవాలి అనే అంశాల పైన ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పుస్తక పరిజ్ఞానంతో పాటు సామాజిక అంశాల పైన ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.

# శిథిలావస్థకు చేరిన తానకుర్ది చెక్‌డ్యాం

- అయోమయంలో రైతులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని తానకుర్ది గ్రామంలో గల చెక్ డ్యాం కూలిపోయే దశకు చేరుకుంది. గ్రామంలో చెక్ డ్యాం నిర్మించినప్పటి నుండి ఇక్కడి గ్రామ ప్రజలకు సాగునీరు, తాగునీటి కష్టాల నుంచి విముక్తి పొందారు. దాదాపు 100 ఎకరాలకు పైబడి వ్యవసాయ సాగుకు ఈ చెక్ డ్యాంలో నీరు నిల్వ ఉంటుంది. దీంతో వేసవికాలం అయిన బోరు బావుల్లో నీటి నిల్వ ఉంటుంది. మండలంలో మిగతా గ్రామాల్లో నీటి ఎద్దటి ఎదురైన ఈరోజు వరకు తానకుర్ది గ్రామంలో సాగు చేయడానికి కానీ తాగునీటి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ చెక్ డ్యాం కాపాడుతుంది.

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం లో డి .శ్రీనివాస్ మంత్రిగా ఉన్న సమయంలో ఈ చెక్ డ్యాం నిర్మించారని గ్రామస్తులు తెలిపారు. రాను రాను దానికి మరమ్మత్తులు చేయలేకపోవడం వల్ల కూలిపోయే పరిస్థితి వచ్చింది. మండలంలోని నీటిపారుదల శాఖ అధికారులు వస్తారు.. వెళ్తారు.. తప్ప సరైన నివేదిక తయారు చేయడంలో ఉన్నత అధికారులు దష్టికి తీసుకు వెళ్లడంలో మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారు. తానాకుర్ది గ్రామంలోని ప్రజలందరీ జీవనోపాధి వ్యవసాయం. ఈ చెక్ డ్యాం లో నీటి నిల్వ ఉన్నందున మచ్చుకారులకు కూడా జీవనోపాధి కలుగుతుంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే భూపతిరెడ్డి తమ గ్రామంపై దయచూపి కొత్త చెక్ డ్యామ్‌ని మంజూరు చేసి గ్రామ సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.


శిథిలావస్థకు చేరిన తానకుర్ది చెక్‌డ్యాం

### చెక్‌డ్యాంపైనే ఆధారం



గ్రామస్తులు జీవన ఉపాధి మొత్తం ఈ చెక్ డ్యాంపైన ఆధారపడి ఉంటుంది. ఒకవేళ చెక్ డాం మొత్తం కూలిపోతే తమ బోర్లలో ఒక చుక్క నీరు కూడా నిల్వ ఉండకుండా పొలాల్లో ఉండే బోరుబావులన్నీ ఎండిపోతాయి. గ్రామంలో కూడా తాగడానికి నీరు కూడా దొరకకుండా పోతుంది. వేసవికాలంలో ఇప్పటికే చాలా గ్రామాలలో నీటి కొరత ఎదుర్కొంటున్నరు. తమ గ్రామంలో చెక్ డాం కట్టిన రోజునుండి పంట పొలాలు సస్యశ్యామలంగా ఉండడంతోపాటు ఎల్లప్పుడూ నీరు ప్రవహిస్తూ ఉండేది. తాగడానికి ఏ రోజు కూడా ఇబ్బంది పడలేదు. నీటిపారుదల శాఖ ఉన్నత అధికారులు, ఎమ్మెల్యే భూపతి రెడ్డి కొత్త చెక్ డ్యామ్ మంజూరు చేసి ఆదుకోవాలి. **రైతు గంగాధర్**

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మెండోర

పోచంపాడ్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పుష్కర ఘాట్ వద్ద గోదావరి నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ గురువారం తెలిపారు. మృతురాలి వయస్సు 40 నుండి 45 లోపు ఉంటుందని అన్నారు. మృతురాలు దాదాపు 4 రోజుల క్రితం మరణించినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. మృతురాలు యొక్క ఆచూకీ తెలిసినవారు స్థానిక ఎస్ఐ 8712659864 , సిఐ 8712659859 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.